

http://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి తెలుగు

సంచలన తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
ఔత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 169 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు సోమవారం, అక్టోబరు 19, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram

సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామి దివ్యదర్శనం

సూర్యమండల మధ్యవర్తిగా భక్తులకు అభయప్రదానం

ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించే సూర్యప్రభ వాహనసేవ

తిరుమల అక్టోబర్ 18

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహనంపై శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో సూర్యమండల మధ్యవర్తిగా వెలుగొందుతున్న స్వామివారిని దర్శించుకుని భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

సూర్యప్రభ వాహనం – సకల జీవకోటికి చైతన్యప్రదాత

సూర్యభగవానుడు సకల జీవరాశులకు చైతన్యాన్ని, ప్రకృతికి వెలుగును, జీవకోటికి శక్తిని ప్రసాదించే ఆరోగ్యప్రదాతగా - మిగతా2లో





కూటమిలో ఐక్యత ఏదీ?



(అమరావతి వెలుగు అక్టోబర్ 18)):

ఏపీలో మున్సిపల్ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. నామినేషన్ల ఘట్టం ఆదివారంతో ముగిసింది. సమయానికి రాకపోవడంతో రాష్ట్రంలోని పలు చోట్ల వైఎస్సార్సీపీ చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండానే వెనుదిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఇందులో భాగంగానే ప్రకాశం జిల్లా దర్శి, అన్నమయ్య జిల్లా రాయచోటిలో వైఎస్సార్సీపీకి చెందిన చైర్మన్ అభ్యర్థులు, పలువురు కౌన్సిలర్లు, పిడుగురాళ్లలో చైర్మన్ అభ్యర్థి షేక్ అబ్దుల్లా నామినేషన్లు దాఖలు చేయలేకపోయారు. ఇదిలా ఉండగా - మిగతా2లో

అనంతపురం మేయర్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో కనిపించని టీడీపీ జెండా

ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు

చంద్రబాబుకు ఓటమి భయం

అరాచకంపై ఎన్నికల కమిషనర్ జోక్యం చేసుకోవాలి

మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్



అమరావతి, అక్టోబర్ 18 :

స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని అందుకే యథేచ్ఛగా అక్రమాలు, ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల నామినేషన్ల సందర్భంగా వరసగా మూడు రోజుల నుంచి రాష్ట్రంలో పలు చోట్ల వైయస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా నిరోధించడంతోపాటు వారి నామినేషన్ పత్రాలు చించివేశారని ఆరోపించారు. వైయస్సార్సీపీ లోక్‌సభ పక్ష నేత పీవీ మిథున్‌రెడ్డిపై పుంగనూరులో హత్యాయత్నం, పులివెందులలో పోలీసుల బాష్పవాయు - మిగతా2లో

ఎంపీ సానా సతీష్ ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థులను ఖరారు చేసిన

మంత్రి సుభాష్

రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు

స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి సమరశంఖం

100 శాతం స్ట్రైక్ రేట్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రధాన అజెండా

కోనసీమ జిల్లా అక్టోబర్ 18:

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఐక్యంగా ముందుకు సాగి, మెరుగైన ఫలితాలు సాధించే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కూటమి ప్రభుత్వ పనితీరు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు కీలక అంశాలుగా ఉంటాయని పేర్కొన్నారు. రామచంద్రపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుత్తుల సాయి, గంధం పల్లంరాజు,కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,నియోజకవర్గ పరిశీలకురాలు మజ్జి పద్మావతి సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, మూడు పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిన అనుభవంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపారు. - మిగతా2లో



అనంతలోఅట్టహాసంగా రమేష్ గౌడ్ నామినేషన్

మాజీ ఎమ్మెల్యే అనంత స్వగృహం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన వైసీపీ శ్రేణులు

62 డివిజన్లకు 62 గెలుస్తామని ధీమా వ్యక్తం చేసిన రమేష్ గౌడ్

కూటమి పాలనలో అనంత అభివృద్ధి కుంటుపడింది : మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్



అనంతపురం, అక్టోబర్ 18

అనంతపురం నగర మేయర్ పదవికి వైఎస్సార్సిపి అభ్యర్థిగా చిట్టూరు రమేష్ గౌడ్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, మాజీ మేయర్ మహమ్మద్ వసీం బలపరిచారు. ముందుగా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్.. మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు - మిగతా2లో

రాయదుర్గం మున్సిపాలిటీపై కూటమి జెండా ఎగరేద్దాం.

చైర్మన్ అభ్యర్థి టశీకశాల హనుమంతును అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి.



అమరావతి వెలుగు రాయదుర్గం రిపోర్టర్ అక్టోబర్ 18 బీజేపీ, జనసేన పార్టీల మద్దతుతో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టశీకశాల హనుమంతును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలో ఆదివారం టశీకశాల హనుమంతు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. 2014--19 మధ్య చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాయదుర్గం నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధిని పరిచయం చేశామన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధికి బలమైన పునాది వేసింది తెలుగుదేశం పార్టీయేనని, నేడు కూటమి ప్రభుత్వం అదే స్ఫూర్తితో పట్టణ సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేశ్ వేగవంతమైన నిర్ణయాలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రాయదుర్గం పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.253 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నామని, పెన్షన్లను పెంచి పేదలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని కాలవ అన్నారు. కూటమి పాలన మరో 15 సంవత్సరాలు కొనసాగితే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. రాయదుర్గం ప్రజలు కులమతాలు, వర్గాలకు అతీతంగా కూటమి పార్టీలను ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో రాయదుర్గం పట్టణ ప్రజలు తనకు 16 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించారని గుర్తుచేశారు. అప్పటి నుంచి పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులకు ప్రజల మద్దతు మరింత బలాన్ని ఇస్తుందని, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీ అందించాలని కోరారు. గతంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజల మద్దతు కోల్పోయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఏ ఒక్క వార్డులోనూ గెలుపు అవకాశాలు లేవని పేర్కొన్నారు. వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత లేదని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే కూటమి అభ్యర్థులనే ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం మున్సిపాలిటీలోని మొత్తం 40 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడంతో పాటు, చైర్మన్ అభ్యర్థి టశీకశాల హనుమంతును అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు.

భారీ జన సందోహం,కోలాహలం మధ్య బీజేపీ మేయర్ అభ్యర్థి నామినేషన్

అనంతపురంలో అజేష్ యాదవ్ నామినేషన్ సందర్భంగా కోలాహలం

కోర్టు రోడ్డు నుంచి టవర్ క్లాక్ మీదుగా సాగిన నామినేషన్ ర్యాలీ





అమరావతి వెలుగు అనంతపురం, అక్టోబర్:18: నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న కూటమి అగ్రనేతలు.కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్,మంత్రి సత్యకుమార్,ఎమ్మెల్యే దగ్గుపాటి,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు,ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి,టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు దేవేంద్రప్ప,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి.భారీగా తరలివచ్చిన కూటమి పార్టీల అభ్యర్థులు.నగర వీధుల్లో రెపరెపలాడిన కూటమి పార్టీల జెండాలు.మా 3పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా అజేష్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.2024లో వచ్చిన స్ట్రైక్ రేట్ కంటే ఇంకా ఎక్కువ ఉంటుంది.మేము చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతారు.2021లో రాష్ట్రంలో గొడ్డలిపార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి విధ్వంసం సృష్టించారు.ఇప్పుడు కూడా అలానే దాడులు చేసి భయభ్రాంతులు సృష్టించాలనుకుంటున్నాడు.కానీ ఇక్కడ ఉండేది ఎన్డీఏ ప్రభుత్వం.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటివి చేస్తే తాట తీస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి తెలియజేశారు.

25 ఏళ్ల తర్వాత గడేకల్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



అమరావతి వెలుగు ఉరవకొండ అక్టోబర్ 18 : విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో 2000--2001 విద్యా సంవత్సరంలో గడేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వంగా కలుసుకున్నారు.సుమారు 25 ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన మిత్రులు పాఠశాల నాటి జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా ఇటీవల మరణించిన తమ సహచర పూర్వ విద్యార్థి బెస్త సంజీవ కుటుంబానికి మిత్రులంతా అండగా నిలిచారు.ఆయన భార్యకు రూ.50,000 ఆర్థిక సహాయంతో పాటు జీవనోపాధి కోసం జిగ్‌జాగ్ కుట్టు మిషన్ అందజేశారు.మిత్రుడి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు.చదువు నేర్పిన గురువులను,కలిసి చదువుకున్న స్నేహితులను గుర్తుచేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు.కాలం మారినా,దూరాలు పెరిగినా బాల్య స్నేహం చెక్కుచెదరదని ఈ కలయిక చాటిచెప్పింది.విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని,ఇలాంటి ఆత్మీయ కలయికలు పాత జ్ఞాపకాలను సజీవంగా ఉంచడంతో పాటు భవిష్యత్ తరాలకు స్నేహం,ఐక్యత విలువను తెలియజేస్తాయని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

సత్యసాయి జిల్లా జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా వజ్ర భాస్కర్ రెడ్డి



అమరావతి వెలుగు కదిరి,అక్టోబర్:18 : శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్మన్ పదవికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా కదిరికి చెందిన వజ్ర భాస్కర్ రెడ్డి పేరును ఖరారు చేశారు.ఈ మేరకు కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్.మక్బుల్ అభ్యర్థి పేరును ప్రకటించారు.వజ్ర భాస్కర్ రెడ్డి ప్రస్తుతం పార్టీ ఆర్గనైజేషన్ యాక్టివిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.పార్టీ కార్యక్రమాల సమన్వయంలో,క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో సంబంధాల బలోపేతంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.ఆయన సేవలను,నిబద్ధతను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు తెలుస్తోంది.రానున్న ఎన్నికల్లో శ్రీ వజ్ర భాస్కర్ రెడ్డి గాండ్లపెంట మండలం నుంచి జడ్పీటీసీ సభ్యునిగా పోటీ చేయనున్నారు.

అమరాపురం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం..



అమరాపురం, అమరావతి వెలుగు అక్టోబర్ 18 శ్రీ సత్య సాయి జిల్లా అమరాపురంమండలంలోని జనసేన పార్టీ ముఖ్యనాయకులు ప్రత్యేక సమావేశాన్ని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల పై చర్చించడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. మండలంలో అమరాపురం హలుకూరు, హేమావతి, శివరం పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయడానికి సమయతమవుతున్నట్లు దీనిపై పార్టీ అధిష్టానానికి ఈ సమాచారాన్ని తీసుకొస్తున్నట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలములోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

కనిగిరి మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి అచ్చాల తిరుపతమ్మ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



కనిగిరి అక్టోబర్ 18 అమరావతి వెలుగు కనిగిరి నియోజకవర్గం కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా కూటమి బలపరిచిన అభ్యర్థి తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీలు చొరవతో పనిచేస్తూ, పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తున్న అచ్చాల రవి సతీమణి అచ్చాల తిరుపతమ్మ నామినేషన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని అచ్చాల తిరుపతమ్మ కు అభినందనలు తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, బొట్టు శీను, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్,బైరెడ్డి జస్వంత్ రెడ్డి, పామూరు టిడిపి యువనేత యాదాల సాయికిరణ్, తుమ్మ అంజనేయ రెడ్డి, బోడవాడ కొండారెడ్డి,యర సింగ్ రాయుడు, మట్టే రాహుల్ యాదవ్, తిరివీధి చంద్ర, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా పాల్గొన్నారు.

అధికారం అడ్డుపెట్టుకుని గెలవానుకోవడం పిరికితనం

నేటి స్థానిక సంస్థల ఎన్నికలలో మీరు చేస్తున్న దాడులే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ ఓటమికి పునాదులు

కూటమి ప్రభుత్వ పతనానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

అమరావతి వెలుగు ఉరవకొండ అక్టోబర్ 18 : కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులపై చేస్తున్న దాడులు,రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న హింసాత్మక ఘటనలు అధికార పార్టీకున్న ఓటమి భయాన్ని తెలియజేస్తున్నాయని ఎమ్మెల్సీ వై శివరామరెడ్డి తెలిపారు.ఆదివారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్ల పాలనలో కూటమి ప్రభుత్వముపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహిస్తే కూటమి అభ్యర్థులు గెలిచే పరిస్థితి లేదని తెలుసుకొని విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులపై దాడులు నిర్వహించటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ తెలిపారు. దేశంలోనే తానో సీనియర్ రాజకీయ నాయకుడినని చెప్పుకునే చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నా, ముప్పై పార్టీలు కలిసివచ్చినా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేక, అధికార బలంతో అడ్డదారుల్లో గెలిచే ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత రెండున్నరేళ్లలో ఇచ్చిన హామీల అమలు,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అసంతృప్తి,వ్యతిరేకత ఉందని చంద్రబాబు గ్రహించారు.అందుకే ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేక దౌర్జన్యాలకు దిగుతున్నారు. నిజంగా ప్రజల మద్దతు ఉందనే నమ్మకం ఉంటే అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఏముంది? అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. పోలీసులు, ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యతను విస్మరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.కడప,పుంగనూరు,రాయచోటి,పులివెందుల,తిరుపతి,గుత్తి, ధర్మవరం తదితర ప్రాంతాల్లో దాడులు, బెదిరింపులు,నామినేషన్ పత్రాల లాక్కోవడం వంటి ఘటనలపై సమగ్ర విచారణ జరగాలి.ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు పోలీస్ యంత్రాంగం అధికార పార్టీకి కొమ్ముకాయాల్సిన అగత్యం ఎందుకు,భారత రాజ్యాంగం ఇచ్చిన మీ అధికార హక్కులను ఎవరి ప్రయోజనాల కోసమో తాకట్టు పెట్టడం ఎంతవరకు సమంజసమో అధికారులు, పోలీసు యంత్రాంగం ఆలోచించాలి.ప్రశాంతంగా ఉన్న రాయలసీమ ప్రాంతాల్లో మళ్లీ ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచే నమ్మకం కూటమి ప్రభుత్వానికి లేదు. అందుకే అధికారాన్ని అడ్డుపెట్టుకుని నామినేషన్ కేంద్రాల గేట్ల వద్ద వైఎస్సార్ సీపీ అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించనీయకుండా టీడీపీ కార్యకర్తలు, రౌడీలు కాపలా కాస్తున్నారు.

టీడీపీకి షాక్.. వైఎస్సార్‌సీపీలోకి 12 కుటుంబాలు

మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక



అమరావతి వెలుగు డి.హీరేహాళ్, అక్టోబర్ 18 డి. హీరేహాళ్, మండలంలోని పూలకుర్తి గ్రామానికి చెందిన 12 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథరెడ్డి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. మెట్టు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీలో తగిన గుర్తింపు లేకపోవడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు కాలేదనే అసంతృప్తితో పార్టీని వీడినట్లు చేరిన వారు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ నాయకత్వంపై విశ్వాసంతో పార్టీలో చేరిన వారిని నాయకులు అభినందించారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీమా తిప్పయ్య, ఆదెప్ప, కృష్ణ, లింగప్ప, కన్నయ్య, నడిమింటి శంకర,

అనంత నగరంలో ఆఖరు రోజున ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ పూర్తి

జిల్లా ఎస్పీ పి.జగదీష్

నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల పరిశీలన



అమరావతి వెలుగు అనంతపురం అక్టోబర్ 18 అనంతపురం నగరంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా సాగేలా చూడాలని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి అధికారులను ఆదేశించారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ఎస్పీ గారు ఆదివారం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మరియు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ అమలు చేస్తున్న భద్రతా చర్యలను, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

నిబంధనల ఉల్లంఘన జరగకూడదు:

ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. ఎన్నికల నియమ నిబంధనలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల పరిధిలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరిగినా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు.

శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యం:

బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. కేంద్రాల వద్దకు వచ్చే నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజల రాకపోకలను నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అవాంఛనీయ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు సిబ్బంది అందరూ సమన్వయంతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ జగదీష్ వెంట నగర సి.ఐ లు, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

తెలుగు మహిళల సందడి 42 వార్డు మహిళా టీడీపీ నాయకురాలు. ముతుకూరి బీ బీ నామినేషన్...



అమరావతి వెలుగు ధర్మవరం అక్టోబర్ 18 ధర్మవరం తెలుగుదేశం పార్టీమహిళా నాయకురాలు ముతుకూరి బీ బీ ఆదివారం పలువురు తెలుగు మహిళలతో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్న గారి ఆదేశాల మేరకు ఈరోజు 42 వ వార్డు రాజేంద్రనగర్ కు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని గా ముతుకూరి బీబి గారు పెద్ద ఎత్తున ర్యాలీ తో వెళ్ళి నామినేషన్ వేయడం జరిగింది ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

తలుపుల టీచర్స్ జట్టు ఘనవిజయం

చంద్రబాబు అజేయ 75 పరుగులు.. 10 వికెట్ల తేడాతో విజయం







అమరావతి వెలుగు అనంతపురం అక్టోబర్ 18: శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో కనేకల్ టీచర్స్, తలుపుల టీచర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ పోటీలో తలుపుల టీచర్స్ జట్టు 10 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కనేకల్ టీచర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. జట్టులో నాగరాజు 28, గోవింద్ 25, సూరిబాబు 21, లాలుస్వామి 12 పరుగులు చేశారు. తలుపుల టీచర్స్ బౌలర్లు బాబా ఫక్రుద్దీన్, నాగరాజు చెరో రెండు వికెట్లు పడగొట్టగా, ఖాజాపీర్, తిరుపాల్, నాయుడు, నరేష్ ఒక్కో వికెట్ తీశారు. అనంతరం 136 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన తలుపుల టీచర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో వికెట్ కోల్పోకుండా 138 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ చంద్రబాబు 35 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 75 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. మరో ఓపెనర్ పవన్ 41 బంతుల్లో ఐదు ఫోర్లతో అజేయంగా 40 పరుగులు చేశాడు. దీంతో తలుపుల టీచర్స్ జట్టు 10 వికెట్ల తేడాతో ఘనవిజయాన్ని నమోదు చేసింది.

ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు..

అనుమతులు లేని సభలు సమావేశాలు నిర్వహించరాదు..
జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలు --
నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు:
జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారు...



అమరావతి వెలుగు పుట్టపర్తి అక్టోబర్ 18 శ్రీ సత్యసాయి జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉన్నాయని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారు తెలిపారు. ఈ ఆంక్షలను రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించరాదని ఎస్పీ గారు స్పష్టం చేశారు. అమలులో ఉన్న ఆంక్షలకు విరుద్ధంగా నలుగురికి మించి గుమిగూడరాదని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు, వివాదాలకు దారితీసే ప్రచారం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు సంయమనం పాటిస్తూ, ఎలాంటి వివాదాలకు లేదా ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ప్రజలకు శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, యువత, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

పంచాయతీరాజ్ జట్టు ఘనవిజయం

ప్రతాప్ అర్ధసెంచరీతో అదరగొట్టాడు.. 8 వికెట్ల తేడాతో విజయం





అమరావతి వెలుగు అనంతపురం అక్టోబర్ 18: శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో పంచాయతీరాజ్ జట్టు 8 వికెట్ల తేడాతో ఉరవకొండ టీచర్స్ జట్టుపై ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఉరవకొండ టీచర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. జట్టులో ఆదినారాయణ 20, అంజి 14, సురేష్ 13 పరుగులు చేశారు. పంచాయతీరాజ్ బౌలర్లు రేవంత్, నరేష్, హరికిరణ్, బసవరాజు, శంకర్ తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం 102 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పంచాయతీరాజ్ జట్టు కేవలం 8.5 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టు బ్యాటర్ ప్రతాప్ 37 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 59 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. మరో బ్యాటర్ ఆనంద్ 18 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 25 పరుగులు సాధించాడు. ఉరవకొండ టీచర్స్ బౌలర్లు నరేష్ సుబ్బు ఒక వికెట్ తీశారు. దీంతో పంచాయతీరాజ్ జట్టు 8 వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది.

తలుపుల టీచర్స్ జట్టు ఘనవిజయం

చంద్రబాబు అజేయ 75 పరుగులు.. 10 వికెట్ల తేడాతో విజయం







అమరావతి వెలుగు అనంతపురం అక్టోబర్ 18: శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో కనేకల్ టీచర్స్, తలుపుల టీచర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ పోటీలో తలుపుల టీచర్స్ జట్టు 10 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కనేకల్ టీచర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. జట్టులో నాగరాజు 28, గోవింద్ 25, సూరిబాబు 21, లాలుస్వామి 12 పరుగులు చేశారు. తలుపుల టీచర్స్ బౌలర్లు బాబా ఫక్రుద్దీన్, నాగరాజు చెరో రెండు వికెట్లు పడగొట్టగా, ఖాజాపీర్, తిరుపాల్, నాయుడు, నరేష్ ఒక్కో వికెట్ తీశారు. అనంతరం 136 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన తలుపుల టీచర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో వికెట్ కోల్పోకుండా 138 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ చంద్రబాబు 35 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 75 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. మరో ఓపెనర్ పవన్ 41 బంతుల్లో ఐదు ఫోర్లతో అజేయంగా 40 పరుగులు చేశాడు. దీంతో తలుపుల టీచర్స్ జట్టు 10 వికెట్ల తేడాతో ఘనవిజయాన్ని నమోదు చేసింది.

అనపర్తిలో తొమ్మిది లక్షలతోఅమ్మవారికి అలంకరణ



తూర్పుగోదావరి జిల్లా అమరావతి వెలుగు రిపోర్టర్ అక్టోబర్: అనపర్తి స్థానిక శేషగిరిరావుపేటలో సాయిబాబా మందిరంలో ఏడవ సంవత్సరం నెలకొల్పిన శ్రీ విజయ కనకదుర్గ పీఠంలో నవరాత్రులు ఏడవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భాగంగా తొమ్మిది లక్షల రూపాయలతో వైభవంగా కన్నుల పండగ 50 100 500 రూపాయి నోటులతో ప్రత్యేక అలంకరణ చేసినట్లు అమ్మవారి పీఠం అర్చకులు జి ఈశ్వర్ శర్మ తెలియజేశారు. మీ అమ్మవారి ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక సందడిగా మారింది. అధిక సంఖ్యలో గ్రామంలో ఉండే భవానీలు భక్తులు తండోపదండాలుగా అమ్మవారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

వైభవంగా శ్రీ జయలక్ష్మి మాత 105వ జన్మదిన వేడుకలు

గోపూజ, పంచామృత అభిషేకం, చండీ హోమంతో ఆధ్యాత్మిక సందడి
ఆర్ఓ వాటర్ ప్లాంట్, 24 గంటల నీటి సరఫరా ప్రారంభం.. ఉచిత వైద్య శిబిరం





ఆధ్యాత్మికం జయలక్ష్మీపురం అక్టోబర్ 18: పూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, పూజ్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీల దివ్య ఆశీర్వాదాలతో శ్రీ జయలక్ష్మి మాత 105వ జన్మదిన వేడుకలు ఎస్‌జీఎస్ ఆశ్రమం, జయలక్ష్మీపురంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. జయలక్ష్మి మాత జన్మదిన వేడుకల్లో భాగంగా ఉదయాన్నే గోపూజ నిర్వహించారు. అనంతరం వేద పండితుల వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవార్లకు పంచామృత అభిషేకం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం విశేషంగా నిర్వహించిన చండీ హోమంలో భక్తులు పాల్గొని లోకక్షేమం, సర్వజన సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యంజన్మదిన వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఆశ్రమంలో ఏర్పాటు చేసిన నూతన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. దీంతో ఆశ్రమానికి వచ్చే భక్తులు, సేవకులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. అదేవిధంగా ఆశ్రమంలో 24 గంటల నీటి సరఫరా సౌకర్యాన్ని ప్రారంభించారు. నిరంతర నీటి సరఫరా అందుబాటులోకి రావడంతో ఆశ్రమ కార్యకలాపాలకు మరింత సౌలభ్యం కలగనుంది. భక్తులు, పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. సేవా కార్యక్రమాల్లో భక్తులు, ఆశ్రమ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలతో ఆశ్రమ ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా భక్తులు శ్రీ జయలక్ష్మి మాత ఆశీస్సులు పొందుతూ "జై గురుదత్త.. శ్రీ గురుదత్త" నామస్మరణతో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

రాప్తాడు లో అన్ని ప్రాంతాల్లో గెలవాల్సిందే

ఎంపీటీసీల ఎంపికపై కొనసాగుతున్న కసరత్తు
ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో ముమ్మరంగా అభ్యర్థుల ఎంపిక





అమరావతి వెలుగు అనంతపురం అక్టోబర్ 18 స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మూడో రోజు కూడా కొనసాగింది. అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. ఆదివారం కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ప్రధానంగా ఆత్మకూరు మండలం పరిధిలోని ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు, అనంతపురం రూరల్ మండలంలో కొన్ని ఎంపీటీసీ స్థానాల అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘంగా చర్చించారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల్లోని పలు కీలక స్థానాల అభ్యర్థుల ఎంపికపై ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉండి, నిరంతరం అందుబాటులో ఉండే నాయకులనే అభ్యర్థులుగా ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, స్థానిక నాయకులు, కార్యకర్తల అందరి అభిప్రాయాలను, సమీకరణాలను నిశితంగా పరిశీలించిన తర్వాతే తుది జాబితాను ప్రకటిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

దేవాలయాల వద్ద పటిష్ట భద్రత

దేవాలయాల వద్ద గస్తీ, అకతాయిలు, పిక్ పాకెటర్లపై ప్రత్యేక నిఘా

అనుమానితుల సంచారంపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి



అమరావతి వెలుగు అనంతపురం అక్టోబర్ 18 చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి మరియు దేవి నవరాత్రుల వేడుకలను జిల్లా ప్రజలందరూ అత్యంత ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని లిజిల్లా ఎస్పీ పి. జగదీష్, పిలుపునిచ్చారు. పండుగ సంబరాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సంతోషకరంగా సాగేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. ?దసరా వేడుకలు, అమ్మవారి దర్శనాలు మరియు ప్రత్యేక పూజల నేపథ్యంలో దేవాలయాల వద్ద భద్రత, పోలీసుల గస్తీ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ గారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రధాన భద్రతా చర్యలు :

దేవాలయాల వద్ద ప్రత్యేక గస్తీ ం పోలీసు బందోబస్తు :

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన దుర్గాదేవి ఆలయాలు మరియు ఉత్సవ మండపాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశాం. అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిరంతరం పోలీసు గస్తీ నిర్వహించేలా ప్రత్యేక బృందాలను కేటాయించాము. క్యూలైన్ల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాము.

అకతాయిలు, పిక్ పాకెటర్లపై ఉక్కుపాదం

'శక్తి బృందాల' నిఘా :

దేవాలయాలు, రద్దీగా ఉండే పూజా కేంద్రాల వద్ద భక్తుల రద్దీని ఆసరా చేసుకుని చేతివాటం ప్రదర్శించే పిక్ పాకెట్లు, చైన్ స్నాచర్లు మరియు ఆకతాయిల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాం. ఇందులో భాగంగా మహిళలు, యువతుల రక్షణ కోసం 'శక్తి బృందాలు' , ప్రత్యేక నిఘా వర్గాలను రంగంలోకి దించాము. నిఘా నేత్రాలు ద్వారా ప్రతి కదలికను పరిశీలిస్తున్నాము.

రహదారి భద్రత ం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు:

పండుగ ప్రయాణాలు మరియు బంధువుల రాకపోకలతో రహదారులు రద్దీగా మారే అవకాశం ఉన్నందున జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్ల వద్ద పెట్రోలింగ్ ముమ్మరం చేశాం. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వెళ్లడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ప్రధాన మార్గాల్లో 'డ్రంక్ అండ్ డ్రైవ్' టెస్ట్‌లు కఠినంగా నిర్వహిస్తాం.

ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు అప్రమత్తం:

పండుగ సందర్భంగా సొంతూళ్లకు లేదా బంధువుల ఇళ్లకు వెళ్లే ప్రజలు తమ ఇళ్లకు పటిష్టమైన తాళాలు వేసుకోవాలి. విలువైన ఆభరణాలు, నగదును ఇళ్లలో ఉంచకుండా భద్రపరుచుకోవాలి. తాళాలు వేసి వెళ్లే విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 'నమీ' యాప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ పెంచుతాం.

సోషల్ మీడియాపై నిఘా :

పండుగ వేళల్లో సోషల్ మీడియా వేదికగా మతపరమైన చిచ్చుపెట్టే వదంతులు, ఫేక్ న్యూస్ లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే పోస్టులు షేర్ చేసే వారిపై సైబర్ క్రైమ్ పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుంది. అలాంటి వారిపై తక్షణమే చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయి.

ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ :

అనంతపురం జిల్లా ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తిగా సహకరించి, పండుగను ప్రశాంతంగా, సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని కోరుతున్నాను. దేవాలయాల వద్ద భక్తులు తమ బంగారు ఆభరణాలు, పర్సుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు గానీ లేదా డయల్ 112 / అనంతపురం జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించవలసిందిగా కోరుతున్నాను. జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు."

నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన స్థానిక సంస్థల ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్,





అమరావతి వెలుగు అనంతపురం, అక్టోబర్ 18 : అనంతపురం జిల్లాలోని– అనంతపురం నగర పాలక సంస్థలో స్థానిక సంస్థల ఎన్నికలు – 2026లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను ఆదివారం అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, పరిశీలించారు. నగర పాలక సంస్థకు చేరుకున్న జనరల్ అబ్జర్వర్ కు కమిషనర్ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అభ్యర్థుల నామినేషన్ల దాఖలు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని, సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగేలా నగర పాలక సంస్థ కమిషనర్ కు పలు సూచనలను జనరల్ అబ్జర్వర్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ఆదివారం నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ



అమరావతి వెలుగు ధర్మవరం అక్టోబర్ 18 స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఎంజీఎం బాలుర పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారు ఆదివారం సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణ: చివరి రోజు కూడా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిబంధనల అమలు: ఎన్నికల నియమ నిబంధనలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని, ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

నిరంతర నిఘా: నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

శాంతిభద్రతలకు ప్రాధాన్యత: నామినేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమన్వయంతో విధుల నిర్వహణ: ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ గారు, డీఎస్పీ జగన్నాధం రాజు గారు, సీఐలు రెడ్డప్ప, జయ నాయక్, మొహమ్మద్ అలీ, సునీత, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా ధృవీకరణ పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

– అనంతపురం నగర పాలక సంస్థలో ఎంసిఎంసి ఏర్పాటు..

– : జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



అమరావతి వెలుగు అనంతపురం, అక్టోబర్ 18 : అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మీడియా ధృవీకరణ మరియు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు. స్థానిక సంస్థల (మున్సిపాలిటీ మరియు జడ్పిటిసి, ఎంపిటిసి) ఎన్నికలకు సంబంధించి టీవీ ఛానెళ్లు / కేబుల్ నెట్‌వర్క్ / రేడియో / సినిమా హాళ్లు / బహిరంగ ప్రదేశాలలో ఆడియో విజువల్ డిస్‌ప్లేలు / ఈ-పేపర్లు / బల్క్ ఎస్ఎంఎస్‌లు / వాయిస్ మెసేజ్‌లు / సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ధృవీకరణ, 'పెయిడ్ న్యూస్' పరిశీలన మరియు పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయిలో మీడియా ధృవీకరణ మరియు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కమిటీ చైర్మన్ గా, కమిటీ సభ్యులుగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సభ్యులుగా మీడియా ధృవీకరణ మరియు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతపురం నగర పాలక సంస్థలో ఎంసిఎంసి ఏర్పాటు..:అనంతపురం నగర పాలక సంస్థ (మున్సిపాలిటీ)లోని కింది అంతస్తులో (గ్రౌండ్ ఫ్లోర్) ఉన్న పన్నుల విభాగం (నంబర్ 12)లో మీడియా ధృవీకరణ మరియు పర్యవేక్షణ కమిటీ (వీవఒఱు జవతీఅటఅఓఓఅశీఅ ఖఅఒ వీశీఅతీశీతీఅఅస్త జశీఎఎతీవవ, వీజవీజ) ఏర్పాటు చేయడం జరిగింది. ఏదైనా గుర్తింపు పొందిన లేదా నమోదైన రాజకీయ పార్టీ లేదా వ్యక్తిగత అభ్యర్థి ద్వారా ఏదైనా రాజకీయ ప్రకటన యొక్క ధృవీకరణ కోసం దరఖాస్తును, అటువంటి ప్రకటన యొక్క టెలికాస్ట్ / ప్రసారం / ప్రదర్శన ప్రారంభమయ్యే తేదీకి కనీసం మూడు రోజుల ముందుగా నియమించబడిన కమిటీకి సమర్పించాలి. అటువంటి ప్రతి దరఖాస్తు అనెక్సర్-ఎలో సూచించిన ఫార్మాట్‌లో ఉండాలి. ప్రతిపాదిత ప్రకటన యొక్క ఎలక్ట్రానిక్ రూపంలో రెండు కాపీలు, దానితో పాటు సక్రమంగా ధృవీకరించబడిన ప్రతిలేఖనం(ట్రాన్స్క్రిప్షన్) తదితర వివరాలతో సమర్పించాల్సి ఉంటుంది. పెయిడ్ న్యూస్ కొరకు జిల్లా స్థాయి వీజవీజ పర్యవేక్షిస్తుంది.

పుట్టపర్తిలో రేపు పీజీఆర్ఎస్ రద్దు

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



అమరావతి వెలుగు పుట్టపర్తిఅక్టోబర్ 18:ఈనెల 19వ తేదీ సోమవారం రోజున స్థానిక సంస్థల ఎన్నికలు మరియు మహర్నవమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవుదినం ప్రకటించబడింది. ఈ నేపథ్యంలో, పుట్టపర్తి రెవెన్యూ భవన్‌లో నిర్వహించాల్సిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం జరగదని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా కోరారు.అర్జీలు సమర్పించేందుకు ఎవరూ కూడా సోమవారం రోజున రెవెన్యూ భవన్‌కు రావద్దని సూచించారు. అదేవిధంగా, క్షేత్రస్థాయిలో కూడా ఎటువంటి పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించడం జరగదని స్పష్టం చేశారు.

ఘనంగానేషనల్ వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు హాజరైన మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు





తూర్పుగోదావరి జిల్లా అమరావతి వెలుగు రిపోర్టర్ అక్టోబర్ 18: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్) జన్మదిన వేడుకలను శనివారం రాత్రి అభిమానులు ఘనంగా నిర్వహించారు. నేషనల్ వెంకటరెడ్డికి చెందిన స్థానిక సూర్యశ్రీ థియేటర్ ప్రాంగణంలో అట్టహాసంగా నేషనల్ వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నేషనల్ వెంకటరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు అనపర్తి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అత్యంత ఉత్సాహాన్ని నింపింది. దీంతో నేషనల్ వెంకటరెడ్డి నాయకత్వాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు... గ్రామ ప్రముఖులు... వివిధ సంఘాల నాయకులు... జన్మదిన సందర్భంగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలతో పాటు తమ మద్దతును పెద్ద ఎత్తున ప్రకటించారు. నేషనల్ వెంకటరెడ్డి జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాలుగా అనపర్తి రాజకీయాల్లో పరోక్షంగా కీలక పాత్ర పోషిస్తూ వచ్చిన నేషనల్ వెంకటరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు రావాలని అభిమానులు పెద్ద ఎత్తున పట్టు పట్టడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో అనపర్తి పంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసేందుకు ముందుకు రావడం జరిగిందని, అయితే అనపర్తి పంచాయతీ సర్పంచ్ పదవి బిసిలకు కేటాయించడంతో అనపర్తి 14 వ వార్డు సభ్యుడిగా నేషనల్ వెంకటరెడ్డి పోటీ చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే ప్రకటించారు. దీంతో నేషనల్ వెంకటరెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. నేషనల్ వెంకటరెడ్డి నిర్ణయం పట్ల స్థానికంగా పలువురు వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గజమాల, పూలకిరీటం, దుశ్శాలువాతో నేషనల్ వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అభిమాన జనం ఆత్మీయ, అభిమానాలతో ముంచెత్తారు. ఈ నేషనల్ వెంకటరెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమం అనపర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో పెద్ద ఎత్తున ఉత్సాహాన్ని నింపింది.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కూటమి పార్టీల మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్



అనంతపురం,అక్టోబర్:18: అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ అధిష్టానం ద్వారా ఎంపికైన బీజేపీవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు,మాజీ మంత్రి,టిడిపి జిల్లా ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాపరెడ్డిని అజేష్ కలిశారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అజేష్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ భేటీలో ఎన్నికల్లో కూటమి తరఫున అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.నగర అభివృద్ధిని కాంక్షిస్తూ,కూటమి శ్రేణులన్నింటినీ సమన్వయం చేసుకుంటూ భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిశానిర్దేశం చేశారు. కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తల పూర్తి మద్దతుతో ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ అన్నారు.

వైసీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ రాము పేరు ను ఖరారు చేసిన ఎమ్మెల్సీ తోట



తూర్పుగోదావరి జిల్లా అమరావతి వెలుగు రిపోర్టర్ అక్టోబర్ 18: మండపేట పురపాలక సంఘ ఎన్నికల చైర్పర్సన్ అభ్యర్థిగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రాము పేరును రాష్ట్ర శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో డాక్టర్ రాముకు కండువా కప్పి సీనియర్ వైసీపీ నాయకులంతా విజయోత్సవ ఆశీస్సులు అందించారు. దీంతో పట్టణం లో రసవత్తర పోరు సాగనుందనీ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, పోతంశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.